మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



## ఇంటర్నేషనల్ స్కూల్‌కు స్థలాన్ని పరిశీలించిన డీఈఓ రవిందర్..



స్కూల్‌కు స్థల పరిశీలన చేస్తున్న దృశ్యం

**అడ్డాకుల,మార్చి 22 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం పక్కన గల పాఠశాల స్థలాన్ని శుక్రవారం డీఈఓ రవిందర్ పరిశీలించారు. అడ్డాకుల మండల కేంద్రంలో సర్వే నం. 530,531,532లో మూడెకరాలు, ఒక్క ఎకరా గ్రామ కంఠానికి చెందిన స్థలాన్ని ఇంటర్నేషనల్ స్కూల్ మండల స్థాయిలో నిర్మించుటకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పరిశీలిస్తున్నట్లుగా డీఈఓ రవిందర్ తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారితో కలిసి అడ్డాకుల మండల తహసిల్దార్ మదన్మోహన్‌గౌడ్, ఎంపిడిఓ శ్రీనివాసులు, ఎంఈఓ నాగయ్య, పాఠశాల ఇంఛార్జి హెచ్‌ఎం ఉమాపతిరెడ్డి, పిడి అంజిలయ్యగౌడ్ పరిశీలించి స్థలానికి సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. ఆస్థలంలో కంపచెట్లు తొలగించి బౌండరీస్ ఏర్పాటు చేయాలని ఎంపిడిఓ శ్రీనివాసులును ఆదేశించారు. కార్యక్రమంలో ఏఎంఓ శ్రీనివాసులు, సీఈఓ బాలుయాదవ్, మండల పరిషత్ సూపరింటెండెంట్ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### తాగునీటి సమస్యలు తలెత్తకుండా

## చర్యలు చేపట్టాలి : జిల్లా కలెక్టర్ సంతోష్



అధికారులతో సమావేశమైన జిల్లా కలెక్టర్ సంతోష్

**గద్వాల ప్రతినిధి మార్చి 22 ప్రభాతవార్త:** వేసవిలో ప్రజలకు త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్సు హాలులో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు అపూర్వచౌహన్ తో కలిసి మండలాల వారిగా ప్రజలకు అందిస్తున్న తాగునీటిపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయితీలు, మున్సిపల్ పరిధిలో ప్రజలకు తాగునీరు (మిషన్ భగీరథ) ద్వారా అందించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, ఎక్కడైనా నీటి కొరత తలెత్తితే ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతరం తాగునీటిని సరఫరా ను గ్రామాలలో నిరంతరం అందించాలని, త్రాగునీరుకు ఇబ్బంది లేకుండా బోరుబావులు, హ్యాండ్ పంపుల ముందస్తు మరమ్మత్తులు చేపట్టి పూర్తిస్థాయిలో పనిచేసే విధంగా సిద్దం చేయాలని అన్నారు. మరమ్మత్తు పనులన్నీ మూడు రోజులలో పూర్తి చేయాలని, అందుకు అవసరమైన గ్రామపంచాయితీ నిధులను వినియోగించుకోవాలని తెలిపారు. పైప్‌లైన్లు మోటార్లను కూడా సరిచూసుకోవాలని సూచించారు. ఇట్టి పనులలో నిర్లక్ష్యం తగదని హెచ్చరించారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఈఈ ఇంట్రా శ్రీధర్ రెడ్డి, గ్రిడ్ ఈఈ భీమేశ్వరరావు, జిల్లా పరిషత్ సిఈఓ కాంతమ్మ, ఇంచార్జి డిపిఓ వెంకట్‌రెడ్డి, ఎంపీడీవోలు, ఎంపిఓలు, మిషన్ భగీరథ డిఈ, ఏఈలు పాల్గొన్నారు.

## ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలి..

- కొత్త అంతర్ జిల్లా చెక్‌పోస్టును తనిఖీ చేసిన ఎస్పీ
- జిల్లా ఎస్పీ వైభవ్ రఘునాథ్ గైక్వాడ్



వాహనాలను తనిఖీ చేస్తున్న జిల్లా ఎస్పీ

**వెల్దండ, మార్చి 22 ప్రభాతవార్త:**పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని జిల్లా ఎస్పీ వైభవ్ రఘునాథ్ గైక్వాడ్ అన్నారు. కొత్త గేటు వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ చెక్‌పోస్టును శుక్రవారం జిల్లా ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెక్‌పోస్టుల వద్ద 24 గంటల పాటు సీసీ కెమెరా నిఘా పటిష్టంగా ఉండాలన్నారు. నిబంధనల ప్రకారమే ప్రతి ఒక్కరు నడుచుకోవాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, పరిమితికి మించి డబ్బులు ఎక్కువగా ఉంటే నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో మున్ననూర్ వద్ద అంతర్ రాష్ట్ర చెక్‌పోస్టు, అంతర్ జిల్లా 5 చెక్‌పోస్టులను ఏర్పాటు చేశామని, వెల్దండ, చారకొండ, ఊర్కొండ, బిజినపల్లి మండలం మంగనూర్, పెంట్లవల్లి వద్ద ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 9 స్టాటిస్టిక్స్ బృందాలు, 9 ఫ్లయింగ్ సా ్క్వడ్స్ బృందాలను ఏర్పాటు చేశామని, అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు కొంత నగదుతో పాటు మద్యాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు. సీఆర్పీఎఫ్ బలగాలు జిల్లా కేంద్రానికి చేరుకున్నారని, వారిని చెక్‌పోస్టుల వద్ద తనిఖీల్లో విధులు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. తనిఖీల్లో వెల్దండ ఎస్ఐ రవి, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఎన్నికల ఏర్పాట్లు పూర్తి చేయాలి..

**ఎన్నికల రిటర్నింగ్ అధికారి మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ జి. రవినాయక్**

**వెబ్‌ఎక్స్ ద్వారా పాలమూరు పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల సిబ్బందితో సమీక్ష**



**మహబూబ్‌నగర్ బ్యూరో,మార్చి 22 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్దేశిత సమయంలోగా ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ ఆదేశించారు. శుక్రవారం వెబ్‌ఎక్స్ ద్వారా మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఏఆర్‌ఓలు, జిల్లా నోడల్ అధికారులు, తహసిల్దార్‌తో పార్లమెంట్ ఎన్నికల ఏర్పాట్లపై నోడల్ అధికారులతో కేటాయించిన ఎన్నికల పనులను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లా నోడల్ అధికారులు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఇతర జిల్లాల నోడల్ అధికారులతో సమన్వయంతో ఎన్నికల పనులు నిర్వర్తించాలని సూచించారు. పోలింగ్ సిబ్బంది మొదటి ర్యాండమైజేషన్ ఈనెల 26న నిర్వహించేందుకు డేటాబేస్ సిద్ధం చేసుకుని తగిన ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. పోలింగ్ సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. పిఓలు, ఎపిఓలు, ఇతర పోలింగ్ సిబ్బందికి చేయాల్సి న విధులు, బాధ్యతలపై మాస్టర్ ట్రైనర్ల ద్వారా తగిన శిక్షణ ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం నుండి పంపిణీ చేసిన మెటీరియల్ కాకుండా ఎన్నికల నిర్వహణకు అవసరమైన మెటీరియల్‌ను స్థానికంగా సమకూర్చుకోవాలని ఆదేశించారు. ట్రాన్స్ పోర్టు నోడల్ అధికారి అవసరమైన వాహనాలు సిద్ధం చేయాలని అన్నారు. పోలీస్ నోడల్ అధికారి ఇతర జిల్లాల అధికారులతో అవసరమైన అనుమతులు జారీకి సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు ప్రతిరోజు పర్యవేక్షించాలని, పోస్టర్‌లు, ఫ్లెక్సీ లు తొలగించాలని, ఎంపిడిఓలు, మున్సి పల్ కమిషనర్‌లు, పంచాయతీ కార్యదర్శులతో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. హోం ఓటింగ్ ద్వారా పోస్టల్ బ్యాలెట్ ఓటు వేయడానికి 85 సంవత్సరాలు దాటిన వారికి, పిడబ్ల్యుడి ఓటర్‌లకు ఫాం 12డి పంపిణీ చేయాలని, పంపిణీ చేసి రశీదు తీసుకోవాలని, ప్రతిరోజు రిపోర్టు అందజేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతులు ఉండాలని, మోడల్ పోలింగ్ కేంద్రాలు, మహిళలు, యువత, పిడబ్ల్యుడి నిర్వహించే పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. పిడబ్ల్యుడిఓ దగ్గర డేటా తీసుకుని వారికి రవాణా సౌకర్యం ఏర్పాటు చేయాలని సంబంధిత నోడల్ అధికారిని ఆదేశించారు. ఓటరు జాబితా ఫారం 7,8 పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలని ఆదేశించారు. అకౌంటింగ్ టీమ్‌లకు, ఎఫ్ఎస్‌టి, సి విజిల్, సువిధ, ఎన్‌కోర్ అప్లికేషన్‌లపై శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఎన్నికల ఫిర్యాదులు ఎప్పటికప్పుడు ఫిర్యాదులు కేంద్రం ద్వారా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు, పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఏఆర్‌ఓలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ జి. రవినాయక్

# పాలమూరుతో.. పేగుబంధం..!

- గెలిచినా..ఓడినా ఇక్కడే ఉన్నా..
- నేను లోకల్..ఓట్లడిగే హక్కు నాకే ఉంది..
- ఆరు గ్యారంటీల ఆర్భాటాలు తప్పా..అమలు లేదు
- అబద్ధాల కాంగ్రెస్‌ను నిలదీస్తాం..
- మహిళకు నెలకు రూ.2500 ఎక్కడా..
- మోడీ హయాంలోనే మహిళా సంక్షేమం
- బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ అభ్యర్థి డీకే అరుణ
- అడుగడుగనా ప్రశ్నిస్తాం: బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి
- మహబూబ్‌నగర్‌లో ప్రశ్నిస్తున్న తెలంగాణ మహిళా శక్తి కార్యక్రమం



మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి డీకే అరుణ



ప్లకార్డులు ప్రదర్శిస్తున్న మహిళలు

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 22, ప్రభాతవార్త :** గతంలో ఎంపీగా గెలిచినోళ్లు ఇక్కడ లేరని,ఏమీ అభివృద్ధి చేయలేదని, ప్రస్తుతం ఇక్క పోటీ చేసే వారు కూడా కేవలం ఓట్ల కోసమే వచ్చారని, తనకు పాలమూరుతో పేగుబంధం ఉందని, తాను లోకల్ అని ఈ ప్రాంత బిడ్డగా పాలమూరులో ఓట్లు అడిగే హక్కు తనకే ఉందని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ అన్నారు. మహబూబ్గనర్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ప్రశ్నిస్తున్న తెలంగాణ మహిళా శక్తి కార్యక్రమానికి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డితో కలిసి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పాలమూరు ప్రజల కోసం నిరాహార దీక్షలు చేశానని, ఆర్డీఎస్ తూములు మూసివేత కోసం రాయలసీమ రైతులతో పోరాటం చేశానని గుర్తు చేశారు. మహిళలు తలుచుకుంటే పాలమూరులో తన గెలుపును ఎవ్వరూ ఆపలేరన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నమ్మి మోసం చేసిందని, అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని, మళ్లీ 100రోజుల్లో అమలు చేస్తామని చెప్పి ఇప్పుడేమో 17ఎంపీ సీట్లు గెలిస్తే అమలు చేస్తామంటూ ప్రజలను మభ్యపెడుతున్నారని పేర్కొన్నారు. ఇలాంటి కాంగ్రెస్ నాటకాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలన్నారు. ఉచిత బస్సు ఇవ్వమని మహిళలు ఎవరూ అడిగారని నేడు ప్రజలే ప్రశ్నిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. కాంగ్రెస్ ఓట్ల కోసం రాజకీయం చేస్తూ అమలుకు నోచుకొని హామీలు ఇస్తుందన్నారు. రూ.500గ్యాస్ సిలిండర్ అమలు చేయలేదని, ఇందులోనూ 60శాతం డబ్బులు కేంద్రమే భరిస్తుందన్నారు. కానీ మోడీ మాట ఇస్తే నిరవేరుస్తాడని తప్పక అమలు చేస్తారని చెప్పారు. సూర్యఘర్ స్కీం కింద కేంద్రం 300యూనిట్ల వరకు ఉచితంగా ఇవ్వబోతున్నదని పేర్కొన్నారు. ప్రపంచ దేశాలన్నీ ఆర్థికమాంద్యంతో కొట్టుమిట్టాడుతుంటూ మోడీ పాలనలో భారత్ ఆర్థిక ప్రగతి సాధించిందన్నారు. మహిళలకు ఉజ్వల గ్యాస్ కనక్షన్లు,మరుగుదొడ్లు,ముద్రలోన్స్ ఇచ్చి ఆర్థిక స్వాతంత్రం కల్పించిందన్నారు. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ ఇచ్చి రాజకీయాల్లోనూ ప్రోత్స హిస్తున్నాడని పేర్కొన్నారు.



మాట్లాడుతున్న శిల్పారెడ్డి

**బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి**

మాట్లాడుతూ కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పేరుతో మహిళలు చేసిన గురించి అడుగడుగనా ప్రశ్నిస్తామన్నారు. ఇప్పటివరకు దేశంలో 10కోట్ల మందికి ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు అందించిన ఘన మోడీదన్నారు. అంగన్‌వాడీలు, ఆశావర్కర్లక ఆయుష్మాన్ భారత్ వర్తింపజేస్తున్నట్లు తెలిపారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా మోడీ క్యాబినెట్‌లో 11మంది మహిళలకు అవకాశం కల్పించిన విషయాన్ని గుర్తుచేశారు. గత ప్రభుత్వం ఇలాగే ఉచిత హామీలు ఇచ్చి మోసం చేసిందని ఇప్పుడు కాంగ్రెస్ అదే చేస్తుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. మనం మోడీ కుటుంబమని మోదీకి మద్దతుగా డీకే అరుణను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మజారెడ్డి, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సాహితీరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఏలాంటి నోటీసులు అందలేదు..

**నోటీసులపై వివరణ ఇచ్చిన ఎమ్మెల్యే విజేయుడు**



**అలంపూర్ మార్చి 22 ప్రభాతవార్త :** హైకోర్టు నుండి తనకు ఎలాంటి నోటీసులు అందలేదని ఒకవేళ అట్టి నోటీసులు వస్తే వెంటనే కోర్టుకి అన్ని వివరాలు సమర్పిస్తానని ఎమ్మెల్యే విజేయుడు తెలిపారు.హైకోర్టు నుండి తనకు నోటీసులు జారీ అయినట్టు అట్టి విషయంపై ఎమ్మెల్యే సందిస్తూ...ఎన్నికలకు ఆరు నెలల ముందే ఉద్యోగానికి రాజీనామా చేశానన్నారు.నేను చేసింది తాత్కలిక ఉద్యోగం తప్ప రెగ్యూలర్ ప్రభుత్వ ఉద్యోగం కాదని పేర్కొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్‌ను మద్దతు కోరిన డాక్టర్ మల్లురవి



సంపత్ కుమార్ ను కలిసిన కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి

**గద్వాల ప్రతినిధి మార్చి 22 ప్రభాతవార్త :** ఏఐసీసీ సెక్రటరీ,మాజీ ఎమ్మెల్యే డా.సంపత్ కుమార్ నివాసానికి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి శుక్రవారం వెళ్ళి మద్దతు కోరారు.నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించబడ్డ డా.మల్లు రవి శుక్రవారం ఉదయాన్నే డా.సంపత్ కుమార్ నివాసానికి చేరుకొని రాబెయే ఎంపీ ఎన్నికల్లో తనకు మద్దతివ్వాలని కోరడం జరిగింది.ఆయనకు కంగ్రాట్స్ తెలిపిన ఏఐసీసీ సెక్రటరీ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్,తాను కాంగ్రెస్ పార్టీకి విధేయుడనని,పార్టీ ఏ నిర్ణయం తీసుకున్నా శిరసావహించి పార్టీ గెలుపు కోసం పని చేస్తానని చెప్పడం జరిగింది.

## డా.బి.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఎ గ్రేడ్..!

**ఉమ్మడి పాలమూరులో తొలి కళాశాలగా రికార్డు**

**ఫలించిన అధ్యాపక విద్యార్థి బృందాల కృషి**

**సహకరించిన కళాశాల పూర్వ విద్యార్థులు**



జడ్చర్లలోని డా.బి ఆర్‌ఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల

**జడ్చర్ల ,మార్చి 22 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలోని డా. బిఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎఎసి (జాతీయ మదింపు మరియు గుర్తింపు సంస్థ)లో ఎ గ్రేడ్ సాధించినదని కళాశాల ప్రిన్సి పల్ డా. అప్పియా చిన్నమ్మ తెలిపారు. 2023 మార్చి 15,16 తేదీలలో న్యాక్ బృందం కళాశాలలో పర్యటించింది. ఆ పర్యటనలో భాగంగా 2.82 సిజిపిఎతో బి++గ్రేడ్ ఇచ్చారు. వచ్చిన గ్రేడ్‌తో సంతృప్తి చెందని కళాశాల ప్రిన్సి పల్, అధ్యాపక, అధ్యాపకేతర బృందం గత సంవత్స రం అప్పీల్ చేయడం జరిగింది. ఈ అప్పీల్‌లో భాగంగా కళాశాలను పున: పరిశీలించి గుర్తింపు ఇవ్వవలసిందిగా కోరడంతో ఈ సంవత్స రం ఫిబ్రవరి 21, 22వ తేదీల్లో న్యాక్ బృందం కళాశాలను పర్యటించి వివిధ అంశాలలో జరుగుతున్న విద్యాసంబంధ విషయములను పరిశీలించారు. వాటి ఫలితాలు శుక్రవారం మధ్యాహ్నం వెలువడ్డాయి. ఈ ఫలితాల్లో కళాశాలకు 3.24 స్కోర్‌తో ఎ గ్రేడ్‌ను కేటాయించింది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలో న్యాక్ ఎ గ్రేడ్ సాధించిన మొట్టమొదటి కళాశాలగా డా.బిఆర్‌ఆర్ కళాశాల చరిత్రకి ఎక్కిందని ప్రిన్సి పాల్ సంతోషం వ్యక్తం చేశారు. దీనివల్ల కళాశాలకు స్వయం ప్రతిపత్తి హోదా 10 సంవత్స రాల వరకు దక్కుతుందని తెలియజేశారు. రాష్ట్రంలో ఏ గ్రేడ్ సాధించిన కళాశాలలు ఏడు ఉన్నాయని ఇది ఎనిమిదో కళాశాలగా నిలిచిపోతుందని, రాష్ట్రంలోని మంచి నాక్ గ్రేడ్ సాధించిన 10 కళాశాలలో ఇది ఒక కళాశాల అని ఐక్యూఎసి కో ఆర్డినేటర్ పాలాది శ్రీనివాసులు తెలిపారు. కళాశాలకు ఉన్నత గ్రేడ్ వచ్చేందుకు కృషి చేసిన సహకరించిన టీచింగ్, నాన్ టీచింగ్, పూర్వ విద్యార్థులు, శ్రేయోభిలాషులకు ప్రిన్సి పాల్ అప్పియా చిన్నమ్మ కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. నేను చదివిన కళాశాల ఎ గ్రేడ్ సాధించవలెనని పట్టుదలతో పున: పరిశీలన ప్రక్రియలో ఐక్యూఎసి కోఆర్డినేటర్‌గా బాధ్యతలు స్వీకరించాను. మంచి గ్రేడ్ సాధించడానికి నిరంతరం కృషి చేసాను. ఈ రోజు నేను చదివిన ఈ కళాశాల గ్రేడ్ సాధించడానికి నిరంతరం కృషి చేశాను. ఈరోజు నేనుచదివిన ఈ కళాశాల ఎ గ్రేడ్ సాధించినందుకు చాలా సంతోషంగా ఉంది. ఈ గ్రేడ్ వల్ల రాబోయే తరాల్లో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మంచి సౌక ర్యాలు కల్పించబడతాయి. ఐక్యూఎసి కో ఆర్డినేటర్ శ్రీనివాసులు.



పటాకులు కాల్చి సంబరాలు చేసుకుంటున్న దృశ్యం

**మంచి ఫలితం సాధించినందుకు సంతోషంగా ఉంది.. ప్రిన్సి పాల్...**

నేను 2020లో ఈ కళాశాలకు ప్రిన్సి పాల్‌గా వచ్చినప్పటి నుండి కళాశాల అభివృద్ధికి చాలా కృషి చేశాను. అంచెలంచెలుగా అభివృద్ధి చేసి కళాశాలను రాష్ట్రంలో ఒక అత్యున్నత స్థానంలో నిలపడం జరిగింది. ఎన్ఎఎసి బృందం కళాశాలలోని అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ గ్రేడ్‌ను కేటాయించింది....డా. అప్పియ చిన్నమ్మ ఎన్ఎఎసి బృందం అనేక అంశాలను తమ నివేదికలో పొందుపరిచింది. అందులో కొన్ని తెలంగాణ బొటానికల్ గార్డెన్ కళాశాలకు కిరీటం వంటిది. బయోడైవర్సిటీ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ సెంటర్ ద్వారా పరిశోధనలకు పెద్దపీట, అంతర్జాతీయ గుర్తింపు పొందిన తెలంగాణ రాష్ట్ర హెర్బేరియం, వృక్షశాస్త్ర విభాగంలో సుమారు కోటికి పైగా పరిశోధన నిధులు సాధించడం, 5 సంవత్స రాలలో 8 పుస్తకాలు 25 రీసెర్చ్ ఆర్టికల్స్ ప్రచురించడం, డా.బి. సదాశివయ్య ఎన్.సుభాషిణిలకు ఒక్కొక్కరికి 5 అవార్డులు రావడం, 30 కెవి సోలార్ ఎనర్జీ ఉండటం, ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థులు జాతీయ స్థాయి క్యాంపులకు వెళ్లడం లాంటి అనేక మంచి కార్యక్రమాలు ఉండటం వల్లనే ఈ గుర్తింపును సాధించామని ప్రిన్సి పల్ తెలిపారు. కళాశాలకు మంచి గ్రేడ్ రావడం పట్ల అధ్యాపక అధ్యాపకేతర బృందం మిఠాయలు పంచుకున్నారు. ప్రాంగణంలో టపాసులు కాల్చి నృత్యం చేస్తూ సంతోషాన్ని వెలిబుచ్చారు. స్థానిక కౌన్సి లర్ సతీష్ ప్రిన్సి పాల్‌ను శాలువా పూలదండతో సన్మానించారు.

### ఓటింగ్ శాతం పెంపునకు

## కృషి చేయాలి..

**స్వీప్ ఆధ్వర్యంలో ఎన్నికల చైతన్య ర్యాలీ**

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 22 ప్రభాతవార్త :** మహబూబ్ నగర్ నగరంలోని రామాలయం, టీచర్స్ కాలనీలో స్వీప్ (సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్) కార్యక్రమాల్లో భాగంగా ఓటరు చైతన్య ర్యాలీ నిర్వహించారు. ఆర్డీఓ ఈ. నవీన్, జిల్లా స్వీప్ కార్యక్రమాల నోడల్ అధికారి డా. శ్రీధర్ సుమన్ పర్యవేక్షణలో కార్యక్రమం కొనసాగింది. తెలంగాణ ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో ఓటర్లను చైతన్యపరిచే కార్యక్రమంలో భాగంగా బూత్ అవేర్నెస్ గ్రూప్‌ల ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఘన్సీ రామ్, ఎన్నికల డిప్యూటి తహసిల్దార్ సునిల్‌కుమార్, డిటి దేవేందర్, ఆర్ఐ నర్సి ంగ్, సుదర్శన్, సూపర్‌వైజర్ సిబ్బంది, బూత్ లెవల్ అధికారులు పలు ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రజలను చైతన్యపర్చారు. ఈ సందర్భంగా స్వీప్ నోడల్ అధికారి మాట్లాడుతూ ఓటర్లలో చైతన్యం తీసుకురావడానికి రాష్ట్ర ఎన్నికల సంఘం పలు కార్యక్రమాలు రూపొందించిందని, 18 సంవత్స రాలు దాటిన ప్రతి వారందరూ కొత్త ఓటరుగా నమోదు కోసం కృషి చేయాలని అన్నారు. ర్యాలీలో భాగంగా అందరికీ వినిపించేలా పలు నినాదాలిచ్చారు. ఓటుహక్కు ప్రజలహక్కు, నిర్భయంగా ఓటేద్దాం ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం, ఓటేసే బాధ్యత మనందరి బాధ్యత, ఓటరు చైతన్యం ప్రజాస్వామ్య ప్రభంజనం, ఓటర్ ఫర్ డెమొక్రసీ వంటి నినాదాలతో హోరెత్తించారు. కార్యక్రమంలో ఆర్డీఓ కార్యాలయ సిబ్బంది, పర్యవేక్షక బృందం పాల్గొన్నారు.




ర్యాలీ ప్రారంభిస్తున్న సభ్యులు

మార్చి 28న శాంతినగర్ పోలీస్ స్టేషన్‌లో

## ఎస్పీ రితి రాజు ప్రజలతో ముఖా ముఖి....



**గద్వాల ప్రతినిధి మార్చి 22 ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ రితి రాజు గురువారం నాడు శాంతి నగర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించి ఫిర్యాదు దారులకు అందుబాటులో ఉంటానని ఎస్పీ రితిరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. వడ్డేపల్లి మండల ఫిర్యాదారులు నేరుగా సంప్రదించి తమ ఫిర్యాదులను అందజేయవచ్చు అన్నారు. తమ సమస్యలను తెలిపేందురు జిల్లా కేంద్రానికి రాలేని వారు పిర్యాదులు పరిష్కారం కాలేదని బావించిన ,ఇతర బాధితులు ఎవరైన మార్చి 28వ తేది (గురువారం) నాడు శాంతి నగర్ పోలీస్ స్టేషన్ లో నేరుగా తమను కలసి పిర్యాదులు అందజేయవచ్చు అని జిల్లా ఎస్పీ రితి రాజ్ , వడ్డేపల్లి మండల ప్రజలకు సూచించారు. పిర్యాదు దారులకు మరింత చేరువగా ఉండాలనే ఉద్దేశం తో మార్చి 28వ తేది (గురువారం) నాడు శాంతి నగర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించనున్న సందర్భంగా అక్కడి ప్రజలకు తమను కలుసుకునేందుకు అందుబాటులో ఉంటానని, ఎవరైన తమ సమస్యలను తెలిపేందుకు జిల్లా కేంద్రానికి రాలేని వారు తమ ఫిర్యాదులు పరిష్కారం కాలేదని బావించిన వారు, ఇతర బాధితులు ఎవరైన నేరుగా తమను కలుసుకొని ఫిర్యాదులు అందజేయచ్చు అని ఎస్పీ తెలిపారు.

## పౌష్టికాహారంపై అవగాహన ..



**ఆత్మకూర్ మార్చి 22 ప్రభాతవార్త :** జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీల లోని విద్యార్థిని విద్యార్థులకు పౌష్టికాహారం పట్ల అవగాహన కార్య క్రమాలు నిర్వహించాలని జిల్లా సంక్షే మఅధికారి లక్ష్మీబాయి వెల్లడించారు. శుక్రవారం రోజు ఆత్మకూరు పట్ట ణంలోని రెండు ఐదవ వార్డులలో కలిగిన అంగన్వాడీ సెంట ర్లను సం దర్శించి ఆమె రికార్డులను పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ బాలింతలకు పౌష్టికాహార వినియోగం పట్ల అంగన్వాడీ టీచర్లు ఆయాలు విస్తృతంగా అవగాహన కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అంగన్వాడీ సెంటర్లలో ఏ మాత్రం అవకతవకలు కొనసాగిన పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటానని ఆమె హెచ్చరించారు. ఆత్మకూరులోని ఆయా సెంటర్లలలో బాలింతలకు సీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు తదతరులతో పాటుగా కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**మక్తల్, మార్చి 22 ప్రభాతవార్త :** ఎమ్మెల్యే తన నివాసంలో మహబూబ్‌నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి ఎన్నికల ప్రచార రథాన్ని ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ గెలుపుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని ప్రతిఒక్కరు సైనికుల్లాగా పనిచేసి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపిం చాలని కార్యకర్తలు ప్రతి గ్రామంలో పార్టీ కార్యకర్తలను బలోపేతం చేసి గడప గడపకు తిరిగి పార్లమెంట్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ పార్టీ నాయ కులు అత్యధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశంలో మోదీ కోసం రాష్ట్రంలో అరుణమ్మ కోసం

**ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలి : బి.కొండయ్య**



**మక్తల్, మార్చి 22 ప్రభాతవార్త :** మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని ఏఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు బి. కొండయ్య ఆధ్వ ర్యంలో నియోజకవర్గ కోర్ కమిటి సమావేశం నిర్వహించారు. కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ డోకూర్ పవన్ కుమార్‌రెడ్డి, బొక్క బాల్‌రెడ్డి హాజరై ముఖ్య నాయకులకు దిశ నిర్దేశం చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి డికె అరుణమ్మను భారీ మెజార్టీతో గెలిపించే విధంగా ప్రతి ఒక్కరు కష్టపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సోమశేఖర్‌గౌడ్, విద్యాసాగర్, ప్రతాప్‌రెడ్డి, కల్లూరి నాగప్ప, భీమ్‌రెడ్డి, బుడ్డన్న, నారాయణ, మల్లికార్జున్, రాజశేఖర్‌రెడ్డి, కొండయ్య, గోపాల్‌రెడ్డి, లక్ష్మణ్, శ్రీని వాస్, క్యామ భాస్కర్, హరీష్, నరసింహ, నరెందర్, లింగం రాజాగౌడ్ పాల్గొన్నారు.

## ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి..

**ఎంపిడిఓ ఆంజనేయులు**



**లింగాల, మార్చి 22 ప్రభాతవార్త :** గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను కూలీలు సద్వినియో గం చేసుకోవాలని ఎంపిడిఓ ఆంజనే యులు కోరారు. శుక్రవారం మండల పరిధిలోని సూరాపూర్ గ్రామంలోని వ్యవసాయ పొలంలో జరుగుతున్న ఉపాధి పనులను ఆయన పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఆంజనేయులు మాట్లాడుతూ ఎండల తీవ్రత పెరుగుతుండడంతో ఉదయం సమయంలో మాత్రమే ఉపాధి పను లు చేసుకోవాలని కూలీలకు సూచిం చారు. పని ప్రదేశాల్లో తప్పకుండా త్రాగునీరు తీసుకెళ్లాలని కోరారు. జాబ్‌కార్డు లేని వారికి జాబ్‌కా ర్డు కల్పించి, ఉపాధి హామీ పథకంలో భాగంగా ప్రతి ఒక్కరికి పని కల్పించాలని కోరారు. ఉపాధి పనులు చేసిన వారికి మాత్రమే మస్టర్‌లో పేర్లు నమోదు చేయాలని, బినామీ పేర్లు నమోదు చేసిన ట్లయితే వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిఓ కర్ణనాయక్, ఎపిఓ హీమామ్ అలీ, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్ పాల్గొన్నారు.

## వధు,వరులను ఆశీర్వదించిన జడ్పి చైర్మన్ సరిత,కాంగ్రెస్ నాయకులు



**గద్వాల ప్రతినిధి మార్చి 22 ప్రభాతవార్త :** శుక్రవారం ఎస్వీ ఈవెంట్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామలింగేశ్వర కాంలే తమ్ముని కూతురు నిచ్చితార్థం లో జడ్పి చైర్మన్ సరిత పాల్గొని నూ తన వధువరులను అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. జడ్పి చైర్మన్ తో పాటు మధుసూదన్ బాబు, లతి పురం వెంకట్రాంరెడ్డి, నాగేందర్ యా దవ్, శ్రీనివాస్ గౌడ్, భాస్కర్ యాద వ్, డీటీడీసీ నరసింహ, ఎల్లప్ప, రాము యాదవ్, కోటేష్, హరిగౌడ్, బొట్టు సుధాకర్, తెలుగు శ్రీను, మేడం రామకృష్ణ, చిన్ని నాగరాజు పగడాకుల శంకర్ వీరన్న, ఇసుక పరుషరాం, అచ్చన్న గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రిక్ మోటార్స్ షోరూం ప్రారంభం..



**బాలానగర్, మార్చి 22 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎలక్ట్రిక్ మోటార్స్ షోరూమ్‌ను స్థానిక ఎస్సై తిరుపాజీ చేతుల మీదుగా ప్రారంభించారు. శుక్రవారం ఈ మేరకు షోరూం నిర్వాహకులు మధు ఆహ్వానం మేరకు హాజరు కావడం జరిగిందని తెలిపారు. నేటి పర్యావరణ జీవితం కోసం ఎలక్ట్రిక్ వాహనాలను ఉపయోగించడం ఎంతో శ్రేయస్కరమని తెలిపారు ఇలాంటి షో రూమ్‌లో బాలానగర్ మండల కేంద్రంలో ప్రారంభించడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, స్థానికులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి చట్టం ఎత్తివేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర సిఐటియు ధ్వజం..

**ఆత్మకూర్ మార్చి 22 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం చట్టాన్ని ఎత్తివేసేందుకు కుట్ర పండుతోందని సిఐటియు అనుబంధ సంఘమైన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ రాజు తీవ్రస్థాయిలో భుజమెత్తారు. శుక్రవారం రోజు ఆత్మకూరు మండలంలోని మోట్లంపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సందర్శించి ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసేందుకు క్రమేపి ప్రతి సంవత్సరం నిధులను తగ్గిస్తుందని అందులో భాగంగనే కుటుంబానికి మొత్తంగా ఒకే జాబు కార్డు అందజేసి చేతులు దులుపుకుంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబంలోని ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు ఇవ్వాలని జాబ్ కార్డు ప్రతి ఒక్కరికి వందరోజుల పని దినాలను కల్పించి ప్రతిరోజు 800 రూపాయల వేతనం చెల్లించే విధంగా ప్రభుత్వం నూతన చట్టం రూపొందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఉపాధి కూలీలు పనిచేస్తున్న ప్రాంతాలలో కనీస సౌకర్యాలు కల్పించడమే కాకుండా మెడికల్ కిట్లు మంచినీటి వసతి కల్పించి కూలీలకు సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గడిచిన సంవత్సరం కాలంగా ఉపాధి హామీ కూలీలను ఏకం చేస్తూ ఉపాధి హామీ పథకం చట్టాన్ని పరిక్షించుకునేందుకు వ్యవసాయ కార్మిక సంఘం పోరాటాలు నిర్వహింస్తుందని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులతో పాటుగా పలువురు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.



మోట్లంపల్లి గ్రామంలో ఉపాధి కూలీలను ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు ఎస్ రాజు

# నామినేటెడ్ పోస్ట్‌కు రాష్ట్ర ముఖ్యమంత్రి సానుకూలం..!

**టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి శక్షావలి**



సిఎం ను కలిసిన టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ శక్షావలి

**గద్వాల ప్రతినిధి మార్చి 22 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని శుక్రవారం ఉదయం ఆయన నివాసంలో సంపత్ కుమార్ ఆధ్వర్యంలో టిపిసిసి రాష్ట్ర అది కార ప్రతినిధి మాస్టర్ శక్షావలి కలిశారు. ఈ సందర్భంగా గత వారం రోజుల కిందట వచ్చినటు వంటి కార్పొరేషన్ చైర్మన్ల విషయంలో నడిగడ్డ కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఎవరికి రాకపో వడాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని శక్షావలి తెలిపారు. ఈ విషయంలో నేను ముఖ్యమంత్రి తో మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా నడిగడ్డలో కాంగ్రెస్ పార్టీ తరఫున గత ప్రభుత్వాన్ని ఎప్పటికప్పుడు ప్రజల కోసం ప్రశ్నిస్తూ నడిగడ్డ ప్రజల గొంతుకగా పనిచేయడం జరిగిందని సిఎం దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది అన్నారు. నడిగడ్డ ఒక బీసీ బిడ్డగా ప్రజా ప్రతినిధిగా కాంగ్రెస్ పార్టీ విజయం కోసం ఆహర్నిసలు పనిచేసినటువంటి నాయకుడిగా గతంలో ఉమ్మడి జిల్లాప్రధానకార్యదర్శిగా, రాష్ట్ర ఓబిసి కార్యదర్శిగా ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగాకొనసాగుతున్న నాకు కార్పొరేషన్‌చైర్మన్‌గా ఒక అవకాశాన్ని కల్పించాలని సంపత్‌కమార్ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డిని కలిసి విన్నవించుకోవడం జరిగింది అన్నారు. ఇందుకు సానుకులంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందిస్తూ వందకి 100 శాతం అవకాశం నడిగడ్డ నాయకులకు కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.

# భగత్ సింగ్ ఆశయ సాధనకై యువత ఉద్యమాలకు సిద్ధం కావాలి..



సమావేశంలో మాట్లాడుతున్న డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టి.రాఘవేంద్ర

**అమరచింత, మార్చి 22, ప్రభాతవార్త :** షాహిద్ భగత్ సింగ్ ఆశయ సాధనకై యువత ఉద్యమాలకు సిద్ధం కావాలని డివైఎఫ్ఐ వనపర్తి జిల్లా అధ్యక్షులు, టి రాఘవేంద్ర యువతకు పిలుపునిచ్చారు. శుక్రవారం అమరచింత మండల కేంద్రంలో జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావే శంలో ఆయన మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎన్నికలలో ఏడా దికి కోటి ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన ఇప్పటివరకు కేంద్ర ప్రభు త్వం ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో విఫలమైందని ఆయన విమర్శించా రు. దేశంలో యువకులకు ఉపాధి అవకాశాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతు న్నారని తక్షణమే కేంద్ర ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాల ని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భగత్ సింగ్ దేశం కోసం అతి చిన్న వయసులోనే విప్ల భావాలు కలిగి బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకం గా పోరాడిన మహోన్నత వ్యక్తి షహీద్ భగత్ సింగ్ అని ఆయన అన్నారు. ఈనెల 23న షాహీద్ భగత్ సింగ్ వర్ధంతి సభ అమరచింత పట్టణంలో ఏర్పాటు చేస్తున్నామని ఈ సభకు ముఖ్య అతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, జాన్ వెస్లీ, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి. ఆనగంటి వెంకటేష్ పట్టణంలోని యువకులు విద్యార్థులు భారీగా హాజరు కావా లని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బి వెంకటేష్, అజయ్, శ్యాంసుందర్, కరుణాకర్, వెంకటేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# భూ సదస్సును జయప్రదం చేయండి..

**తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర అధ్యక్షుడు జక్కుల వెంకటయ్య**



మాట్లాడుతున్న జక్కుల వెంకటయ్య

**చిన్నంబావి, మార్చి 22 ప్రభాతవార్త :** రాష్ట్రంలో లక్షలాది ఎకరాల పోడు భూ ములకు హక్కు పత్రాలు ఇవ్వాలని, సాగు చేస్తున్న భూముల రైతులకు పట్టాలు లేక పలు ఇబ్బందులు తలెత్తుతున్నాయని కనుక రాష్ట్ర వ్యాప్తంగా భూ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ హైదరా బాద్‌లో జరిగే భూ సదస్సును విజయవంతం చేయాలని తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర అధ్యక్షులు జక్కుల వెంకటయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గత పదేళ్ల నుంచి ధరణి పేరుతో పలు భూ సమస్యల పరిష్కారానికి నడుచుకోలేదని పోడు భూముల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని, అందులో భాగంగా హైదరాబాద్‌లో నిర్వహించే సదస్సులో పలు డిమాండ్ల పరిష్కారం చేపట్టాలని నిర్ణయించారు. భూములు సాగు చేస్తున్న రైతులకు పోడు పట్టా లు మంజూరు చేయాలని, సాదా బైనమా దరఖాస్తులను పరిష్కరించాలని, కౌలు రైతులను గుర్తించి రైతుభీమా, పంట రుణాలు, రైతుబంధు ఇవ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎమ్మెస్ స్వామినాథన్ సిఫారసులు అమలు చేయాలని, ఎంఎస్‌పి ధరలను చట్టం చేయాలని, ప్రపంచ వాణిజ్య సంస్థ డబ్ల్యుటిఓ నుండి భారత్ బయటికి రావాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధనకు సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా ప్రొ॥ హరగోపాల్, వ్యవసాయ ప్రొ॥ అల్తాఫ్, జానయ్య, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, రైతు స్వరాజ్య వేదిక కన్నెగంటి రవి పాల్గొంటారని సంయుక్త కిసాన్ మోర్చా తెలంగాణ రాష్ట్ర కమిటి కన్వీనర్లందరు ఈ సదస్సులో పాల్గొంటారని భూ సమస్యల పరిష్కార సదస్సుకు విద్యార్థులు, మేధావులు, ప్రజాస్వామ్యవాదులు, ఆదివాసులు, దళితులు, మహిళలు, రైతులు అందరు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# రోడ్ల విస్తరణ,మంచినీటి సరఫరా, నిరంతర విద్యుత్ సరఫరా బాధ్యత కాంగ్రెస్‌దే..

**బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డి నారాయణ,మున్నూరు రవీందర్

**వనపర్తి టౌన్ మార్చి 22 ప్రభాతవార్త :** బిజెపి ఆధ్వర్యంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్ అధ్యక్షతన వనపర్తి అభివృద్ధి పై లక్ష్మీ కృష్ణ గార్డెన్స్‌లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది. బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్ మాట్లాడుతూ వనపర్తి పట్టణ అభివృద్ధి పై కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని మూడు నెలల కాలంలో ఒక తట్ట మట్టి కూడా ఎత్తలేదని తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న డా. చిన్నారెడ్డి వనపర్తి రోడ్ల విస్తరణ తీర్మానం జరిగినప్పుడు ఎమ్మెల్యేగా ఉన్నారని ఆనాటి 210 జీఓ ప్రకారం రోడ్ల విస్తరణలో ఇల్లు కోల్పోయిన బాధితులకు పునరావసం, నష్టపరిహారం చెల్లించాలని, రోడ్ల విస్తరణ పై ఆర్ అండ్ బిఈఈ దానయ్యను సంప్రదించగా ఎలాంటి బడ్జెట్ అలొకేషన్ చేయలేదని తామేమి చేయలేమని చెప్పాడని, పట్టణంలో మూడు రోజులకు ఒకసారి కూడా తాగునీరు రావడంలేదని రానున్న ఎండాకాలం దుష్ట మంచినీటి సరఫరాపై తగిన ప్రణాళికల రూపొందించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా మున్సిపల్ అధికారులు చూడాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో రోజు ఎన్ని గంటల కరెంటు కోతలు విధిస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారని ఇచ్చే కరెంటు కూడా నాణ్యమైన కరెంటు లేకపోవడం వల్ల రైతుల మోటర్లు కాలిపోయి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆరోపించారు. వనపర్తి పట్టణ అభివృద్ధి పై దృష్టి సారించాల్సిన మున్సిపల్ పాలకవర్గం, ఎమ్మెల్యే మెగా రెడ్డి, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా డా. జి చిన్నారెడ్డి మున్సిపల్ చైర్మన్ లక్ష్యంగా పాలన గాలికొదిలేసిన పాలకవర్గాన్ని గోవా, కేరళక శిబిరాలకు తరలిస్తూ వనపర్తి పట్టణ ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని మున్సిపల్ చైర్మన్ పై ధ్యాస పట్టణ ప్రజలపై లేదని విమర్శించారు.

# నేడు మాదిగ సమ్మేళనం విజయవంతం చేయండి..

**మాదిగ జేఏసి ప్రోగ్రాము ఇంచార్జి నారమాన్ ప్రవీణ్ కుమార్**



విలేకరులతో మాట్లాడుతున్న ప్రవీణ్

**కొత్తకోట మార్చి 22 ప్రభాతవార్త :** మాదిగ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాదిగ జేఏసి ప్రోగ్రాం ఇంచార్జి నారమాన్ ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం కొత్తకోటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు బస్తీ ధవాఖాన ఎదురుగా రెడ్డి మారకు ఖర్వానా ప్రాంగణములో మాదిగల సమ్మేళనం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాతితులుగా మాదిగ జేఏసి వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి, కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూధన్ రెడ్డి హాజరుకానున్నారని తెలిపారు. మాదిగలకు తెలంగాణలో 12 శాతము రిజర్వేషన్ల సాధనకై ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాదిగల దామాశా ప్రకారం మాకు రావల్సిన వాటపై ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాలని సూచించారు. మాదిగలకు కేవలం ఓటు బ్యాంకు గా వాడుకోవడం తప్ప మాకు చేప్పింది ఎం లేదని అన్నారు. అందుకే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నలుమూలల నుండి మాదిగ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు తీవ్ర అన్యాయం జరిగిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మాదిగలకు న్యాయం జరిగిందని తెలంగాణ రాష్ట్ర సాధనలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మాదిగలను కీలుబొమ్మను చేసి ఆడించడాని మండిపడ్డారు. మాదిగలకు ఉన్న కార్పొరేషన్ ను తొలగించి దళిత బంధు పథకం ద్వారా మాదిగలకు కొట్లాట పెట్టించి మా హక్కులను హరించడాని మండిపడ్డారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మాదిగ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## శ్రీశ్రీశ్రీ జమ్ములమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి...



**గద్వాల ప్రతినిధి మార్చి 22 ప్రభాతవార్త :** శుక్రవారం గద్వాల జిల్లా కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ జమ్ములమ్మ, పరుశరామస్వామి వారి దేవస్థానం నందు అమ్మవారిని గద్వాల ఎమ్మెల్యే బండ్ల జ్యోతి కృష్ణ మోహన్ రెడ్డి, సతీమణి బండ్ల జ్యోతి దేవాలయంలో ప్ర త్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకొని అమ్మవారి ఆశీ స్సులను పొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గాయిత్రి సతీష్, ఆలయ కమిటీ డైరెక్టర్స్, కమ్మరి సునీత, రాము, అభిలాష్, మహిళా నాయకురాలు, రాధమ్మ మధుమతి, నా యకులు కార్యకర్తలు యూత్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## రంజాన్ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలి



**మక్తల్, మార్చి22 ప్రభాతవార్త :** 12వ వార్డులో కౌన్సిలర్ ఇర్ఫాన్ అన్వర్ హుస్సేన్ తన నివాసంలో నిరుపేదలకు రంజాన్ పండగ సందర్భంగా 10రకాల వంట వస్తువులు అందజేసి తన ఔనత్యా న్ని చాటుకున్నారు. పేదవాళ్లు కూడా రంజాన్ పండగ సంతోషం గా జరిపించుకోవాలని దాదాపు 150 మందికి కిట్టును అందజే శారు. ఈకార్యక్రమంలో హైమద్, కె. శాంతికుమార్, మనన్, మహ బూబ్ అలీ, డా. మునువర్ అలీ, ఎండి సాదిక్, ఆయూబ్, జోహా ర్, మేరాజ్, నిజాం పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డును తలపిస్తున్న బీరెల్లి చౌరస్తా వద్ద ఉన్న పిజెపి కాలువ ..



**గద్వాల ప్రతినిధి మార్చి 22 ప్రభాతవార్త:** పిజెపి కెనాల్ డం పింగ్ యార్డులా తయారు అయిందని గద్వాల మున్సిపాలిటీ పరిధి రెండో వార్డు బీరెల్లి రోడ్డు నందు పిజెపి కాల్వ పక్కనే డం పింగ్ యార్డు మాదిరి తయారైందని వార్డు ప్రజలు ఆరోపి స్తున్నారు. కుక్కలకు, పందులకు ఆవాసంగా డంపింగ్ యార్డు తయారైందన్నారు. అదే విధంగా చెత్త అంతా కాలువలో పడి జములమ్మ రిజర్వాయర్లో కలిసి నీరు కలుషితమై గద్వాల పట్టణ ప్రజలకు కలుషిత నీరు అందుతుందని పట్టణ ప్రజలు ఆరోపి స్తున్నారు. దీని పై మున్సిపల్ కమిషనర్ సిబ్బంది కఠిన చర్యలు తీసుకోవాలని వార్డు ప్రజలు అంటున్నారు.

## బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేత

**శ్రీరంగపురం మండలం, మార్చి 22, ప్రభాతవార్త :** మండల కేంద్రానికి చెందిన బోల్లేద్దుల కురుమూర్తి కూతురు భార్గవి హైద్రాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యం చేత బాధపడుతున్న విషయాన్ని మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరిరాజు ఎమ్మెల్యే మేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా మెరుగైన వైద్య చికిత్స కోసం సిఎం రిలీఫ్ ఫండ్ 2,00,000/ రెండు లక్షల ఎల్ఓసి మంజూరు చేయగా, ఇట్టి ఎల్ఓసి ని శుక్రవారం మండల కేంద్ర ములో బాధిత కుటుంబసభ్యులకు మండల నాయకులు శ్రీహరి రాజు అందచేశారు. ఈ సందర్భంగా శ్రీహరిరాజు మాట్లాడు తూ..నిరుపేద ప్రజలకు సిఎం సహాయ నిధి అండగా నిలుస్తుం దని, వైద్యం చేయించుకోలేని నిరుపేదలకు భారం కావద్దని ప్రభు త్వం నుంచి ఎల్ఓసి, వైద్యం చేయించుకున్న వారికి సీఎం సహా య నిధి ద్వారా సాయం చేయడం జరుగుతుందన్నారు. ఎల్ఓసి అందుకున్న బాధిత కుటుంబ సభ్యులు తమకు సహకరించిన ఎమ్మెల్యేకు, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## బిజెపి మండల విస్తృత సమావేశం



**పెద్దమందడి, మార్చి22, ప్రభాతవార్త:** పెద్దమందడి మండల కేం ద్రంలో బిజెపి మండల విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ స మావేశానికి ముఖ్యఅతిథిగా వనపర్తి జిల్లా బిజెపి ఉపాధ్యాక్షుడు కుమారస్వామి. బీజేవైఎంఉపాధ్యక్షుడు అరవింద్ హజరయ్యారు. మండల అధ్యక్షుడు తిరుపతయ్య ఆధ్వర్యంలో విస్తృత సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పార్టీ పార్లమెంట్ ఎ న్నికల నిర్వహణపై దశ నిర్దేశం చేశారు. ఎంపీ అభ్యర్థి భరత్ కు మార్ వనపర్తి జిల్లాలో 24 వ తేదీన పర్యటించనుండడంతో జి ల్లా సమావేశంలో భారీ ఎత్తున కార్యకర్తలు పాల్గొని విజయవం తం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్ర ఇన్చార్జిస్ బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులను పరిశీలించిన ఎంపిడిఓ



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఎంపిడిఓ లక్ష్మణ్‌రావు

**ఉప్పునుంతల,మార్చి 22 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మామిళ్లపల్లి, దాసర్లపల్లి గ్రామాలలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను మండల అభివృద్ధి అధికారి లక్ష్మణ్‌రావు శుక్రవారం ఉపాధి పనులను పరిశీలించారు. మామిళ్లపల్లి గ్రామానికి చెందిన శివ అనే రైతు వ్యవసాయ పొలంలో జరుగుతున్న భూమి చదును పనులను ఆయన పరిశీలించారు. అనంతరం దాసర్లపల్లి గ్రామంలో ఉన్న నర్సరీని ఎంపిడిఓ పరిశీలించారు. మొక్కలకు ఎప్పటి కప్పుడు నీటిని పట్టే విధంగా చూడాలన్నారు. వేసవిన దృష్టిలో ఉంచుకొని ఉపాధి కూలీలకు తాగునీటి వసతిని కల్పించాలని ఆయన పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరిగి పోతుండడంతో ఉపాధి పనులను ఉదయం ఏడు గంటల నుండి ప్రారంభించాలని మధ్యాహ్నాంఒంటిగంట వరకు పనిముగించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పవన్, ప్రదీప్‌రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ ఉమాపతిచారి, మల్లేష్ పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు అవగాహన



ఓటింగ్ శాతం పెంచేందుకు అవగాహన కల్పిస్తున్న పంచాయతీ కార్యదర్శులు

**లింగాల,మార్చి 22 ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం లింగాల మండలంలోని ఆయా గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించి ఓటింగ్ శాతం పెంచేందుకు ప్రజలకు అవగాహన కల్పించినట్లు ఎంపిడిఓ ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పోలింగ్ స్టేషన్‌లో అంగన్‌వాడి టీచర్లు, బిఎల్‌ఓలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, విఓఏలతో పంచాయతీ కార్యదర్శులు గ్రామ పంచాయతీలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటును వినియోగించుకోవాలని కోరారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటుహక్కును వినియోగించుకొని వారిని గుర్తించి, వారికి ఓటుహక్కును వినియోగించుకోవాలని తెలియజేయాలని సూచించారు. బూత్‌స్థాయి ఓటింగ్ శాతం పెంచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో పోషణపక్షం



**చిన్నంబావి,మార్చి 22 ప్రభాతవార్త:** చిన్నంబావి మండల కేంద్రంలో పెబ్బేరు ఐసిడిఎస్ ప్రాజెక్టు చిన్నదగడ సెక్టార్ చిన్నంబావి గ్రామ అంగన్‌వాడి కేంద్రంలో పోషణపక్షం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఆసియా, పంచాయతీ సెక్రెటరీ వసంత పాల్గొన్నారు. అంగన్‌వాడి టీచర్ మంజుల గ్రామంలోని గర్భవతులు, బాలింతలు, పిల్లలు తదితరులు హాజరయ్యారు. అనంతరం విద్యార్థులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. పోషకాహారం ప్రాముఖ్యత గురించి తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు ఎక్కువగా తీసుకోవాలనిపోషకాలు గలఆహారం తీసుకోవడం వల్ల పుట్టబోయే బిడ్డ ఆరోగ్యవంతంగా జన్మిస్తారని అన్నారు. మొదటి 1000 రోజుల ప్రాముఖ్యత గురించి వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులు, గ్రామంలోని బాలింతలు, గర్భవతులు తదితరులు పాల్గొన్నారు.

## నివాళులర్పించిన ఎమ్మెల్యే



**మాగనూరు,మార్చి 22 ప్రభాతవార్త:** మండలంలోని వర్కూరు గ్రామానికి చెందిన చెన్నయ్యల్ల సౌరప్ప (93) స్వర్గస్తులైనారు. వార ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ఇవ్వాలని భగవంతుని కోరుకుంటూ పార్థీవదేహంపై పూల మాలతో నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆర్థిక సాయం అందించి ప్రగాఢ సాను భూతి తెలిపారు. మాగనూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్,కాంగ్రెస్ పార్టీ గ్రామఅధ్యక్షుడు భీమప్ప, మాగనూరు మండల సీనియర్ నాయకులు వాకిటి శ్రీనివాస్, దండు సత్యనారాయణ,మక్తల్ కావలి తాయప్ప, మక్తల్ రాజేందర్, వివిధ పార్టీ నాయకులు నివాళులర్పించారు.

## విజయమే లక్ష్యంగా పనిచేద్దాం

■ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఎన్‌జే బోయేజ్



**కొత్తకోట మార్చి22 ప్రభాతవార్త:** విజయమే లక్ష్యంగా పని చేద్దామని కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఎన్ జె బోయేజ్ అన్నారు.శుక్రవారం కొత్తకోట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అనుబంధాలైన బీసీ సెల్ అధ్యక్షులు శ్రీనివాసులు,ఎస్సీ సెల్ అధ్యక్షులు జె కె రాజు,మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఎజాజ్‌లను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బోయేజ్,కిసాన్ సెల్ జిల్లాఅధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కొత్తకోట పట్టణంలో రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కష్టపడి పని చేస్తూ ముందుకు వెళ్తున్నామని పిలుపునిచ్చారు. పాలమూరు గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరేద్దాంఅని రాహుల్‌గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యంగా పనిచేద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, పట్టణ మాజీ సర్పంచి ధన్వాడ బాలస్వామి,మున్సిపాలిటీ కో ఆప్షన్ నెంబర్ జేఎం మిషేక్, మాజీ కో ఆప్షన్ నెంబర్ ఎం ఏ లతీఫ్,ప్రచార కార్యదర్శి పి మోహన్‌రెడ్డి, జెసిపి రాములు సాగర్,ముంత సాయులు యాదవ్,సంద వెంకటేష్ ముదిరాజ్,ఎన్ ప్రవీణ్‌కుమార్,జెనవీన్‌కుమార్,అంజన్న యదవ్,ఎండి తయుబ్, ఎండి నయుమ్,జె సీయోమౌన్,జె కృష్ణయ్య,మేస్త్రి బాబు,కదిరే మహేష్ యాదవ్,కుమ్మరి నాగులు,జే జాన్,బాల్ రెడ్డి,ఎండి రషీద్,ఎండి ఖలీల్,ఎన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## విస్తృతంగా వాహనల తనిఖీలు

**అలంపూర్ మార్చి 22 ప్రభాతవార్త:** మండల పరిధిలోని రైల్వే అండర్ పాస్ దగ్గర ఎస్సై చంద్రకాంత్ తన సిబ్బందితో కలసి శుక్రవారం సాయంత్రం వాహనాలు తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ.... ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందువలన ఎలాంటి ఆధారాలు లేకుండా 50వేలకు మించి ఎక్కువ డబ్బులు తీసుకెళ్లినట్లయితే డబ్బులు సీజ్ చేయబడుతుందని తెలిపారు.ఒకవేళ అత్యవసరం ఉన్నచో అట్టి డబ్బుల రసీదులు కచ్చితంగా మీ వెంట ఉండాలన్నారు. అదేవిధంగా ఎలక్షన్ కోడ్ నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరు కూడా వ్యవహరించకూడదని ఎస్సై తెలిపారు . తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నీటి ఆవశ్యకతపై అవగాహన

- కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ శిబిరం



గ్రామంలో పర్యటిస్తున్న వలంటీర్లు

**మహబూబ్‌నగర్ బ్యూరో,మార్చి 22,ప్రభాతవార్త:** పాలమూరు యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్-1 వలంటీర్ల శిబిరం కొత్తపేట గ్రామంలో కొనసాగుతున్నది. 1-29ఏండ్ల వయస్సున్న నిరుద్యోగుల వివరాలను సేకరించారు. ప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకొని నీటి ఆవశ్యకతపై వివరించారు. ఇంకుడు గుంతలు తవ్వడం ద్వారా భూగర్భ జలాలు పెరిగే అవకాశం ఉందని ప్రజలకు వివరించారు. అనంతరం రిసోర్స్ పర్సన్ డా.భూమయ్య మాట్లాడుతూ వలంటీర్లు సేవా భావాన్ని కలిగి ఉండాలన్నారు. ఎన్ఎస్ఎస్ పథకం ద్వారా నిస్సహాయులకు సేవ చేయడం గొప్ప అవకాశమన్నారు. ఈసందర్భంగా వలంటీర్లు రిసోర్స్ పర్సన్‌ను సన్మానించారు. కార్యక్రమంలో డా.శివకుమార్, ప్రోగ్రాం అధికారి రవికుమార్, సెక్రెటరీ గంగ, హెచ్ఎం నర్సింహారావు,గ్రామస్తులు తిరుపతి, రాజేశ్,ఎంపిటీసీ అరుణ పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలను కఠినంగా అమలు చేయాలి

◆నిబంధనలు పాటించని వారిపై చట్టరీత్య చర్యలు ◆జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్



అంతర్ జిల్లా చెక్‌పోస్టును పరిశీలిస్తున్న ఎస్పీ

**ఊర్కొండ, మార్చి 22 ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో వచ్చినందున నిబంధనలను కఠినంగా అమలు చేయాలని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ పోలీస్ సిబ్బందికి సూచించారు. శుక్రవారం ఊర్కొండ మండల పరిధిలోని ముచ్చర్లపల్లి గేటు వద్ద ఏర్పాటు చేసిన అంతర్ జిల్లా పోలీస్ చెక్ పోస్టును జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, సీఐ నాగర్జునతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలను పోలీసులు పక్కగా అమలుతో పాటు మండల పరిధిలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టును పకడ్బందిగా నిర్వహించాలన్నారు. చెక్ పోస్టు వద్ద అక్రమంగా డబ్బు, మద్యం, ఇతర విలువైన వస్తువులు రవాణా జరగకుండా నిఘా తీవ్రతరం చేయాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినందున ప్రతి ఒక్కరు ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని, నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం స్థానిక పోలీస్‌స్టేషన్‌తో పాటు నూతనంగా నిర్మించబోయే పోలీస్ స్టేషన్ భవనం ఏర్పాటుకు కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. పోలీస్ సిబ్బందితో ఎస్పీ మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని వీలైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ వీరబాబు, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# వట్టెం వెంకన్న బ్రహ్మోత్సవాలు ప్రారంభం



శాస్త్రోక్తంగా బ్రహ్మోత్సవ అంకురార్పణ చేస్తున్న అర్చకులు

**బిజినేపల్లి,మార్చి 22 ప్రభాతవార్త:** వట్టెం శ్రీవెంకటేశ్వరస్వామి వారి 38వ వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం రాత్రి అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. దేవస్థాన స్థానాచార్యులు శ్రీమన్నారాయణచార్యులు, ప్రధాన అర్చకులు ప్రసాదాచార్యుల నేతృత్వంలో సుప్రభాతం, ప్రాతరాధన, అర్చన, సేవాకాలం, బాలభోగ నివేదన, హోమం, శాత్తుమొబై, ఉత్సవాజ్ఞస్నపనం, అలంకారం,రాజభోగ నివేదన, శాత్తుమొబై, తీర్థ ప్రసాద గోష్ఠి, శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం, ఉత్సవానుజ్ఞా, స్వస్తి వాచనం, శ్రీవిశ్వక్సేనారాధన, వాసుదేవ పుణ్యాహం, రక్షాబంధనం, ఋత్విక్ వరణం, మత్సంగ్రహణం,అంకురార్పణం,ధ్వజాధివాసము కార్యక్రమాలను అర్చక బృందం శాస్త్రోక్తంగా బ్రహ్మోత్సవ అంకురార్పణ చేశారు. దేవస్థాన అభివృద్ధి కమిటి చైర్మన్ అనంత నరసింహారెడ్డి, వ్యవస్థాపక సభ్యులు సండడి ప్రతాప్‌రెడ్డి, కూచుకుళ్ల శ్రీనివాస్‌రెడ్డి, అనంత అశోక్‌రెడ్డి, కొర్ర చంద్రారెడ్డిలు బ్రహ్మోత్సవ అంకురార్పణలో పాల్గొన్నారు. శనివారం యాగశాల ద్వారతోరణ ధ్వజకుంభారాధన, వైనతేయ ప్రతిష్ఠా బాలభోగ నివేదన, పూర్ణాహుతి, ధ్వజారోహణం,బలిప్రదానం, శాత్తుమొబై (సంతానార్థులకి గరుడ ప్రసాద వితరణ) రాజభోగ నివేదన, శాత్తుమొబై, తీర్థప్రసాద గోష్ఠి, సాయమారాధన, చతుస్థానార్చన, భేరీతాడనం, దేవతాహ్వానం, హోమం, బలిప్రదానం, శాత్తుమొబై, తీర్థ ప్రసాద గోష్ఠి నిర్వహించినట్లు తెలిపారు.

## వృద్ధులకు రెడ్‌క్రాస్ సంచార వైద్య సేవలు



వృద్ధులకు మందులను పంపిణీ చేస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 22 ప్రభాతవార్త:** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నాగర్‌కర్నూల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పెద్దముద్దునూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరధిలోని నల్లవెల్లి, ఊయ్యాలవాడ గ్రామాల్లోని వృద్ధులకు రెడ్ క్రాస్ సంచార వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సెక్రెటరీ రమేష్‌రెడ్డి మాట్లాడుతూ వైద్య శిబిరంలో 60 ఏండ్లు పైబడిన 126 మంది వృద్ధులకు వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. ఆరోగ్య శిబిరంలో హైపర్ టెన్షన్, డయాబెటిక్ మందు, మల్టీ విటమిన్, కాల్షియం, టానికులు, కంటి చుక్కల మందులు అందించడంతో పాటు ఆరోగ్యపరంగా తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలను వివరించారు.కార్యక్రమంలో జిల్లాయూత్ రెడ్ క్రాస్ జిల్లా కన్వీనర్ డి.కుమార్, పర్యవేక్షణాధికారి కేశవులు, వినోద్, ఎఎన్ఎం జ్యోతి, ఆశా కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## నూతన గవర్నర్‌ను కలిసిన రెడ్ క్రాస్ చైర్మన్ నటరాజ్



నూతన గవర్నర్ రాధాకృష్ణన్ కలిసిన రెడ్ క్రాస్ చైర్మన్ నటరాజు

**గద్వాల్ ప్రతినిధి ,మార్చి 22 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర నూతన గవర్నర్ సి.పి.రాధాకృష్ణన్‌కు మహబూబ్‌నగర్ జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ డాక్టర్ అంబటి నటరాజు అభినందనలు తెలిపారు. గురువారం రాత్రి హైదరాబాద్ లోని రాజ్‌భవన్‌లో రాష్ట్ర రెడ్ క్రాస్ చైర్మన్ విశ్రాంత ఐఎస్ అధికారి అజయ్ మిశ్రా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నూతన గవర్నర్ సిపి రాధాకృష్ణన్ ను లయన్ నటరాజు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో సత్కరించి, పుష్ప గుచ్ఛం జ్ఞాపికలను అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో జిల్లాలో బ్లడ్ బ్యాంకు, సన్నిధి అనాథ ఆశ్రమం శాంతిభవన్ మానసిక వికలాంగుల పాఠశాల అక్షర పాఠశాల, శాంతివన్ మానసిక వికలాంగుల పాఠశాల అక్షర పాఠశాల, చెవిటి మూగ బదిరుల పాఠశాలలను ఈ కార్యక్రమంలో ఐఎస్ అధికారి ప్రిన్సిపాల్ సెక్రెటరీ టు గవర్నర్ బి.వెంకటేశం, జాయింట్ సెక్రటరీ టు గవర్నర్ జె.భవాని మోహన్‌రావు, ఏట కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను సకాలంలో చెల్లించి అపరాద రుసుంపై రాయితీ పొందండి

-మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్‌కుమార్

**కల్వకుర్తిటౌన్, మార్చి 22 ప్రభాతవార్త:** మున్సిపాలిటి పరిధిలో బకాయిలు ఉన్న ఆస్తిపన్ను వెంటనే చెల్లించి మున్సిపాలిటి అభివృద్ధికి తోడ్పడాలని మున్సిపల్ చైర్మన్ ఆశ్రిత్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.అదే విధంగా ప్రస్తుతం బకాయిలు ఉన్న ఆస్తి పన్నులపై వచ్చిన పెనాల్టీ రుసుంలో 90 శాతం తగ్గింపు రాయితీ ఉన్నందున దాన్ని సద్వినియోగం చేసుకొని వెంటనే ఆస్తి పన్ను చెల్లించాలని కోరారు. లేని యెడల తెలంగాణ మున్సిపల్ సంఘం చట్టం రెవెన్యూ రికవరీ యాక్ట్ 2019 ప్రకారం ఆస్తి పన్ను సకాలంలో చెల్లించిన వారిపై చర్యలు తీసుకుంటామని కమిషనర్ కోరారు.

## పాలమూరు వాసి భౌతికకాయాన్ని స్వగ్రామానికి తీసుకురావాలి

◆సీఎం రేవంత్‌రెడ్డిని అభ్యర్థించిన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

◆ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు

**రాజాపూర్,మార్చి 22 ప్రభాతవార్త:** పాలమూరు వాసి భౌతిక కాయాన్ని స్వగ్రామానికి తీసుకురావాలని రాష్ట్రముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అభ్యర్థించారు ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి పాలమూరు జిల్లా జడ్చర్ల నియోజకవర్గం మల్లేపల్లి గ్రామానికి చెందిన సేవకుల జ్ఞానానంద భౌతికకాయాన్ని స్వగ్రామానికి తీసుకురావాలని ప్రభుత్వానికి లేఖ రాశారు.ఎల్‌ఆర్‌నం 492/ఎమ్మెల్యే/జడ్చర్ల/2024,తేది. 20.03.2024. చైనాలోని బీజింగ్‌లో సేవకుల జ్ఞానానంద్ మరణం భౌతికకాయాన్ని తిరిగి స్వదేశానికి హైదరాబాద్‌కు తరలించాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని అభ్యర్థించారు. హనుమాన్‌నగర్, అంబర్‌పేట, హైదరాబాద్‌లో నివసిస్తున్న దివ్యజ్యోతి తండ్రి సేవకుల జ్ఞానానంద్, మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం మల్లేపల్లి గ్రామస్తుడు. జ్యోతి తండ్రి విజిట్ వీసాపై చైనాను సందర్శించారు. అతను ఫిబ్రవరి 22, 2024న హైద్రాబాద్ నుండి బయలుదేరి చైనాలోని గ్వాంగ్‌డాంగ్ ప్రావిన్స్‌లోని గ్వాంగ్‌జై విమానాశ్రయానికి చేరుకొని చైనాలోని బీజింగ్‌లోఉన్నాడు.ఈనెల 17న ఆమె తండ్రి గుండెపోటుతో మరణించారు. అతనికి గుండెపోటు వచ్చిన తరువాత, అతను హెబాయి ప్రావిన్స్‌లోని బోడింగ్ సిటీలోని లిక్సియన్ ఆసుపత్రికి తీసుకెళ్లబడ్డాడు. అక్కడ అతను చనిపోయినట్లు ప్రకటించారు. అతని పార్థీవ దేహాన్ని బాడింగ్ నగరంలోని కంట్రీ స్మశాన వాటికలో ఉంచారు. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగా లేదు. ఆయన భౌతిక కాయాన్ని వీలైనంత త్వరగా చైనా నుంచి హైదరాబాద్, తెలంగాణకు పంపించాలని ఆమె అభ్యర్థించారు. కావున దివంగత సేవకుల జ్ఞానానంద్ భౌతికకాయాన్ని చైనా నుండి భారతదేశానికి స్వదేశానికి రప్పించాలనే అభ్యర్థనను పరిశీలించాల్సిందిగా నేను మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాను. జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ పంపారు.

## పలు శుభకార్యాలలో పాల్గొన్న అభిమన్యురెడ్డి

**రాజాపూర్,మార్చి22ప్రభాతవార్త:** మండల పరిధిలోని పలు శుభకార్యాలలో ఎంపిటిసి చించోడు అభిమన్యురెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల పరిధిలోని చొక్కంపేట, తిర్మలాపూర్, రాఘవపూర్ గ్రామాలలో పలు వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం తిర్మలాపూర్ గ్రామంలో అనిరుధచారి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో సత్యనారాయణస్వామి వ్రతానికి హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు. శుభాకాంక్షలు తెలిపారు. రాజాపూర్ గ్రామానికి చెందిన సున్నపు రాజు కూతుర్ల పుట్టుచీర (సారీ ఫంక్షన్) కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ వేడుకలలో అభిమన్యురెడ్డితో పాటు వివిధ గ్రామాల మాజీ సర్పంచ్‌లు, మాజీ ఉప సర్పంచ్‌లు,అభిమన్యు యువసేన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ జల దినోత్సవం



**కల్వకుర్తిటౌన్, మార్చి22 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా శుక్రవారం నీటి యొక్క అవశ్యకత, నీటిని ఎలా పొదుపు చేయాలనే విషయాలపై ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శివరాం ఆధ్వర్యంలో సిబ్బందికి, రోగులకు వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ శివరాం మాట్లాడుతూ వర్షంవచ్చినప్పుడు వరదగా వచ్చే నీటిని వృధా చేయకుండా ఇంకుడు గుంతలు నిర్మించు కోవాలని దాని ద్వారా భూగర్భజలాలు పెరిగి ప్రకృతిలో చెట్లుపెరిగి కాలుష్యం తగ్గించడానికి దోహద పడుతాయన్నారు. గ్లోబల్ వార్మింగ్ తగ్గించడానికి ఉపయోగపడుతుందని, ఆసుపత్రిలో ఎక్కడ కూడా కులా యి ద్వారా నీటిని వృధా కాకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యురాలుడాక్టర్ స్వర్ణలత, డాక్టర్ యశోద,నర్సింగ్ అధికారులు,పారామెడికల్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, ఇతర సహాయక సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పేదల ఆకాంక్షలను నెరవేర్చేది కాంగ్రెస్

◆జిల్లా గిరిజన ప్రధాన కార్యదర్శి గోవిందనాయక్



కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న ఎంపిటిసి శ్రీశైలం తదితరులు

**బిజినేపల్లి,మార్చి22 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని 4 కోట్ల మంది ప్రజల ఆకాంక్షలనునెరవేరుస్తూ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలులో శరవేగంగా ముందుకు సాగుతున్నదని జిల్లా గిరిజన ప్రధాన కార్యదర్శి గోవిందనాయక్ అన్నారు.ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్‌రెడ్డి సమక్షంలో లట్టుపల్లి ఎంపిటిసి శ్రీశైలం బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు పుల్యానాయక్, కృష్ణ, భాష్యా, పాండు, శ్రీను నాయక్‌లను ఎమ్మెల్సీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారభించినట్లు చెప్పారు. 100 రోజుల పాలనలో ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచారని, రూ. 500లకే వంటగ్యాస్ సిలిండర్ పథకాన్ని కూడా ప్రభుత్వం అమలు చేసిందన్నారు. అర్హులైన పేద కుటుంబాలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేసేందుకు గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించి 200ల యూనిట్లలోపు విద్యుత్‌ను వినియోగించే గృహ వినియోగదారులందరికి జీరో విద్యుత్ బిల్లులు జారీ చేసిందన్నారు.ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకాన్ని ప్రారంభించారని వచ్చే ఎన్నికల్లో గిరిజనులు కాంగ్రెస్ వైపు నిలబడి అత్యధిక పార్లమెంట్ సీట్లను సాధిస్తామని వివరించారు.కార్యక్రమంలో వాల్యానాయక్, బాలునాయక్, చందులాల్, పాండునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి

◆వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆంజనేయులు



సమస్యలు పరిష్కరించాలని ప్ల కార్డులు ప్రదర్శిస్తున్న దృశ్యం

**చిన్నంబావి,మార్చి 22 ప్రభాతవార్త:** మండల పరిధిలోని దగడపల్లి గ్రామంలో ఉపాధిహామీ పని ప్రదేశాన్ని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం. ఆంజనేయులు గ్రామ కమిటీ అధ్యక్షుడు రాముడులు కూలీల సమస్యలు పరిష్కరించాలని కోరారు. వేసవికాలం కావడంతో రైతు భూముల్లో పనులు లేనందున ప్రత్యేకంగా ప్రతి ఉపాధి కూలీకి 100 రోజుల పని కల్పించి, రోజువారి కూలీ రూ. 600లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ఆరు వారాల క్రితం చేసిన కూలీ డబ్బులు చెల్లించాలని, పే స్లిప్‌లు ఇవ్వాలని కనీస వసతులైన మంచి నీరు, టెంటు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇవ్వాలని, కూలీలకు ప్రమాద భీమా రూ. 5 లక్షలు కల్పించాలని ప్రతి గ్రామానికి ఒక్క టిఎను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ప్ల కార్డులతో ఆందోళన చేయడం జరిగింది.సమస్యలు అన్ని పరిష్కరించి ఉపాధి కూలీలకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

## గుండాల దేవాలయ ముఖ ద్వారానికి భూమి పూజ



ఆలయ ముఖ ద్వారా నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం

**వెల్దండ, మార్చి22 ప్రభాతవార్త:** గుండాలలో వెలిసిన శ్రీఅంబరామలింగేశ్వరస్వామి ఆలయ ముఖ ద్వారా నిర్మాణినికి బొల్లంపల్లి గ్రామానికి చెందిన దాత చిల్వేరు రామస్వామి శుక్రవారం మండల కేంద్రంలో భూమి పూజ చేశారు. శ్రీశైలం-హైదరాబాద్ జాతీయ రహదారి నుంచి గుండాల వెల్లే మార్గంలో ఆలయ ముఖ ద్వారం వద్ద రామస్వామి కుటుంబ సభ్యులతో కలిసి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ముఖద్వారా నిర్మాణానికి ముందుకొచ్చిన దాతరామస్వామిగౌడ్, అలివేల కుటుంబ సభ్యులను పార్టీలకతీతంగా గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, నాయకులు పర్వత్‌రెడ్డి, మట్ట వెంకటయ్యగౌడ్,పుట్ట రాంరెడ్డి,విజయేంద్‌రెడ్డి, పుల్లయ్య, శ్రీనివాస్ ముదిరాజ్,మల్లేష్ ముదిరాజ్, బాలస్వామి శర్మ, కిష్టాలు, ప్రసాద్, మట్ట విష్ణుగౌడ్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌కు ఘన సన్మానం



**వెల్దండ, మార్చి 22 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన నగిరిగారి ప్రీతమ్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుద్దటి నారాయణ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసిశాలువాలతోసన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గుద్దటి నారాయణ మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ నిధుల ద్వారా పేద ఎస్సీల అభివృద్ధికి కృషి చేయాలన్నారు.

## విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణీ



విద్యార్థులకు బాటిల్స్ పంపిణీ చేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, మార్చి 22 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు క్లాస్మెట్ క్లబ్ ఆధ్వర్యంలో వాటర్ బాటిల్స్‌ను పంపిణీ చేశారు. వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ క్లాస్మెట్ క్లబ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శికలిమిచెర్ల రమేష్ తనయుడు కలిమిచెర్ల సాయి తేజస్ జన్మదినాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు వాసవీక్లబ్ అధ్యక్షులు చిదిరె శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమానికి క్లాస్మెట్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు వాస రాఘవేందర్ హాజరై విద్యార్థులకు బాటిల్స్ పంపిణీ చేసి మాట్లాడారు. క్లాస్మెట్, వాసవీక్లబ్‌ల ఆధ్వర్యంలో విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత నిచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో వాసవీక్లబ్ రీజియన్ చైర్మన్ జూలూరు సత్యం,వాసవీక్లబ్ కోశాధికారి దుగ్గిఅశోక్,సభ్యులు రాఘవేందర్, అశోక్, రాజేందర్, వాసా లక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిర్మల, రఘురాం, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## అదుపు తప్పి ఆటో బోల్తా : ఒకరు మృతి



ప్రమాదానికి గురైన ఆటో



ప్రమాదంలో మృతి చెందిన అనసూయ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 22 ప్రభాతవార్త:** అదుపు తప్పి ఆటో బోల్తాపడటంతో ఒకరు మృతి చెందగా, పలువురికి గాయాలైన సంఘటన నాగర్‌కర్నూల్ మున్సిపల్‌లోని నాగనూలు గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దాపూర్ గ్రామం నుంచి ఆటోలో ప్రయాణీకులను ఎక్కించుకొని నాగర్‌కర్నూల్‌కు వస్తుండగా ఆటో డ్రైవర్ అతివేగం కారణంగా కుక్కను తప్పించబోయి అదుపు తప్పి ఆటో బోల్తా పడటంతో పెద్దాపూర్ గ్రామానికి చెందిన ఆశా కార్యకర్త మారేడి అనసూయ (47) మృతి చెందినది. 108 వాహన సహాయంతో మిగతా నలుగురు క్షతగ్రాతులను నాగర్‌కర్నూల్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతురాలు అనసూయకుముగ్గురు కుమారులు, భర్త వెంకటయ్య ఉన్నారు. భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గోవర్ధన్ తెలిపారు.

## వైభవోపేతంగా సంతోషిమాత కలశ, ఉద్యాపన పూజలు



ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 22 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఓంనగర్ కాలనీలోని సంతోషిమాత దేవాలయంలో శుక్రవారం అమ్మవారికి కలశ, ఉద్యాపన పూజలు శాస్త్రోక్తంగా వేదమంత్రోచరణల మధ్య నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు అల్లాడి ప్రకాష్‌శర్మ తెలిపారు. మహిళా భక్తులచే అమ్మవారికి అభిషేకం, కలశ పూజలు, ఉద్యాపనం, సామూహిక కుంకుమార్చన, వడిబియ్యం వన్నింపూ, ప్రత్యేక పాటలతో డోలోత్సవం, ప్రత్యేక నైవేద్యాల నివేదన, మహామంగళారతితో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులందరికి ప్రసాద వితరణ, అన్నదాన పంపిణీ కార్యక్రమంచేపట్టారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భాగ్యమ్మ శ్రీదేవి, రాజేశ్వరి, అరుణ, వివిధ ప్రాంతాలకు చెందిన మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ జమ్ములమ్మ అమ్మవారి హుండీ ఆదాయం లెక్కింపు





హుండీని లెక్కిస్తున్న ఆలయ అధికారులు

**గద్వాల ప్రతినిధి మార్చి 22 ప్రభాతవార్త :** శ్రీశ్రీశ్రీ జమ్ములమ్మ పరుశరామ స్వామి దేవస్థానము హుండీ ఆదాయం రూ.27,28,309 రూపాయలు అని ఈఓ ఆర్ పురేందర్ తెలిపారు. శుక్రవారం రోజున శ్రీశ్రీశ్రీ జమ్ములమ్మ, పరుశరామస్వామి దేవస్థానము యందు జాతర అనంతరం హుండీల లెక్కింపు కార్యక్రమం దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకురాలు వెంకటేశ్వరి, ఆలయ కార్యనిర్వహణాధికారి,ఆర్ పురేంధర్ కుమార్,ఆలయ చైర్మన్ గాయత్రి సతీష్ కుమార్,ఆలయధర్మ కర్తలు,ఆలయ సిబ్బంది భక్తుల సమక్షంలో నిర్వహించారు.45 రోజులకు గాను 27,28,309=00 అక్షరాల ఇరవై ఏడు లక్షల ఇరవై ఎనిమిది వేలా మూడువందలా తొమ్మిది మాత్రమే ఆదాయం వచ్చిందన్నారు.ఇందులో నోట్ల ద్వార రూ.26,4,000 రాగా, నాణెముల ద్వార రూ.1,24,000 వచ్చిందన్నారు.మొత్తం హుండీ లెక్కింపు ద్వార రూ.27,28,309=00 వచ్చిందన్నారు. మిశ్రమ బంగారం 28 గ్రాములు,మిశ్రమ వెండి 12 కేజీల 200 గ్రాములు వచ్చిందని తెలిపారు.

## ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి

**లింగాల,మార్చి 22 ప్రభాతవార్త :** గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను కూలీలు సద్వినియో గం చేసుకోవాలని ఎంపిడిఓ ఆంజనే యులు కోరారు. శుక్రవారం మండల పరిధిలోని సూరపూర్ గ్రామంలోని వ్యవసాయ పొలంలో జరుగుతున్న ఉపాధి పనులను ఆయన పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఆంజనేయులు మాట్లాడుతూ ఎండల తీవ్రత పెరుగుతుండడంతో ఉదయం సమయంలో మాత్రమే ఉపాధి పను లు చేసుకోవాలని కూలీలకు సూచిం చారు. పని ప్రదేశాల్లో తప్పకుండా త్రాగునీరు తీసుకెళ్లాలని కోరారు. జాబ్‌కార్డు లేని వారికి జాబ్‌కా ర్డు కల్పించి, ఉపాధి హామీ పథకంలో భాగంగా ప్రతి ఒక్కరికి పని కల్పించాలని కోరారు. ఉపాధి పనులు చేసిన వారికి మాత్రమే మస్టర్‌లో పేర్లు నమోదు చేయాలని, బినామీ పేర్లు నమోదు చేసిన ట్లయితే వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిఓ కర్ణనాయక్, ఎపిఓ హీమామ్ అలీ, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్ పాల్గొన్నారు.

## వధు,వరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

**గద్వాల ప్రతినిధి మార్చి 22 ప్రభాతవార్త :** శుక్రవారం ఎస్వి ఈవెంట్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామలింగేశ్వర కాంతే తమ్ముని కూతురు నిచ్చితార్థం లో జడ్పి చైర్మన్ సరిత పాల్గొని నూ తన వధువరులను అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలిపారు.జడ్పి చైర్మన్ తో పాటు మధుసూదన్ బాబు,లతి పురం వెంకట్రాంరెడ్డి,నాగేందర్ యాదవ్,శ్రీనివాస్ గౌడ్,భాస్కర్ యాద వ్, డీటీడీసీ నరసింహ,ఎల్లప్ప, రాము యాదవ్,కోటేష్,హరిగౌడ్,బొట్టు సుధాకర్,తెలుగుశ్రీను,వేండం రామకృష్ణ,చిన్నినాగరాజుపగడాకుల శంకర్ వీరన్న,ఇసుక పరుషరాం, అచ్చన్న గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌కు సన్మానం

**వెల్దండ, మార్చి 22 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమి తులైన నగిరిగారి ప్రీతమ్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుద్దటి నారాయణ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతోసన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గుద్దటి నారాయణ మాట్లాడుతూ ఎసీ ్సి కార్పొరేషన్‌నిధుల ద్వారా పేద ఎసీ ్సల అభివృద్ధికి కృషి చేయాలన్నారు.

# ఆదమరిస్తే ఆగమైతం

- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి
- ఆశీర్వదించండి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థిగా గెలిపించండి: సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు, మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి



ఇండోర్ స్టేడియంలో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే యెన్నం, ఎంపి అభ్యర్థి చల్లా

**మహబూబ్‌నగర్ బ్యూరో,మార్చి 22 ప్రభాతవార్త:** ఆదమరిస్తే ఆగమైతమని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని క్రీడా మైదానంలో బాలుర కళాశాల మైదానంలో మార్నింగ్ వాక్ సందర్భంగా మహబూబ్‌నగర్ ఎంపి అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డితో కలిసి పలువురు వాకర్స్‌తో మాట్లాడారు. కలివిడిగా మైదానంలో తిరిగి పలు అంశాలపై వాకర్స్‌తో ముచ్చటించారు. ఇండోర్ స్టేడియంలో కాసేపు క్రీడాకారులతో కలిసి ఎంపి అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి, ఎమ్మెల్యే యెన్నంమున్సిపల్ చైర్మన్ నంద్‌గౌడ్, బ్యాడ్మింటన్ ఆడి క్రీడాకారులను ఉత్తేజపరిచారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మహబూబ్‌నగర్ ఎంపి స్థానానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇంఛార్జిగా కొనసాగుతున్నారని, మహబూబ్‌నగర్ ఎంపి స్థానానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇంఛార్జిగా కొనసాగుతున్నారని, మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాను అన్ని విధాలా అభివృద్ధి చేయాలనే ఆలోచన ఆయనకు ఉందని, మహబూబ్‌నగర్ జిల్లాను అన్నివిధాలా అభివృద్ధి చేసుకునేందుకు ఇంతకు మించిన అవకాశం



మైదానంలో వాకింగ్ చేస్తున్న ఎమ్మెల్యే యెన్నం, ఎంపి అభ్యర్థి చల్లా

మనకు రాదని స్పష్టం చేశారు. 1952లో బూర్గుల రామకృష్ణారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మన మహబూబ్‌నగర్‌కు 100 టిఎంసిల నీటి ప్రాజెక్టుల కోసం అనుమతులు మంజూరు చేసిన, తదనంతరం 1956లో తెలంగాణ రాష్ట్రంలో ఆంధ్ర రాష్ట్రం కలిసిన తరువాత తెలంగాణా రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని,మళ్లీ ఒకసారి మనం ఆదమరిచి ఓటు కాంగ్రెస్ పార్టీకి కాకుండా ఏ ఇతర పార్టీలకు వేసిన మన భవిష్యత్తును మన పిల్లల జీవితాలను నష్టం చేసి వారమవుతామని అలా చేస్తే రాబోయే తరం మనలను క్షమించదని ఆయన స్పష్టం చేశారు. ఉమ్మడి జిల్లా అభివృద్ధికి 3వేల కోట్లతో ఇంజనీరింగ్ కళాశాల,మెడికల్ కళాశాల అగ్రికల్చర్ కళాశాలతో పాటుగా ఎన్నో ఏళ్ల కలను నిజంచేయడానికి 3 వేల కోట్ల రూపాయలతో కొడంగల్,నారాయణపేట ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేశారు. ఈ ఎత్తిపోతల పథకం ద్వారా సుమారు లక్ష ఎకరాలకు సాగునీరు అలాగే ఎన్నో గ్రామాలకు తాగునీరు అందుతుంది.అంతేకాదు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పాలమూరు యూనివర్సిటీకి 100 కోట్ల నిధులు తేవడం, ఇంజనీరింగ్ కళాశాల మరియు లా కళాశాల ఏర్పాటుకు సంబంధించి మౌలిక ఆదేశాలు జారీ చేయడంజరిగిందని ఆయన చెప్పారు. అలాగే మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ కోసం రాష్ట్రఐటిశాఖ మంత్రి శ్రీధర్‌బాబు అనుమతి ఇచ్చారని, ఆర్అండ్‌బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి 20 కోట్ల రూపాయలు మంజూరు చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎలక్షన్ కోడ్ ముగిసిన వెంటనే ఈ అభివృద్ధి పనులు పూర్తిస్థాయిలో ప్రారంభం అవుతాయని ఆయన చెప్పారు. కాబట్టి మనం ఓటుద్వారా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బహుమతిగా ఇచ్చి, అండగా నిలవాలని, ఇంకా అధిక మొత్తంలో ఎన్నో అభివృద్ధి పనులు పూర్తి చేసుకొని అధునాతన మహబూబ్‌నగర్‌ను తయారు చేసుకుందామని ఆయన తెలిపారు. తాను యువకుడినని పేరు పెట్టి పిలిస్తే పలుకుతానని పాలమూరు ఎంపి అభ్యర్థిగా తనను ఆశీర్వదించి అందరూ ఆదరించాలని సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితుడు మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి కోరారు. సమస్య ఏదైనా పరిష్కరించేందుకు ముందుంటానని స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని, సీఎం రేవంత్‌రెడ్డి సొంత జిల్లా కావడంతో అన్ని విధాలుగా అభివృద్ధి చెందేందుకు ఎమ్మెల్యేలతో కలిసి సమన్వయంతో పని చేస్తామని పేర్కొన్నారు. తనను ఎంపిగా గెలిపించాలని పాలకుడిగా కాదు సేవకుడిగా అందరికి అందుబాటులో ఉంటానన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, ఎన్‌పి వెంకటేష్, బెక్కరి మధుసూదన్‌రెడ్డి, సిజె బెనహర్, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ సాయిబాబా, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, ఫయాజ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీకార్యనిర్వాహక అధ్యక్షులు అజ్మత్ అలీ, ఏర్పుల నాగరాజు పాల్గొన్నారు.



## గ్రంథాలయంలో మౌలిక సౌకర్యాలు కల్పిస్తాం

- జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

**కొత్తకోట, మర్చి 22, ప్రభాతవార్త:** గ్రంధాలయంలో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. శుక్రవారం కొత్తకోట పట్టణ కేంద్రంలో శాఖ గ్రంధాలయంలో గ్రంధాలయమును పరిశీలించారు.ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రస్తుతం విద్యార్థులకు పోటీపరీక్షల నిమిత్తం పుస్తకాలు ఇస్తామని తెలిపారు. రోజువారి పాఠకులకు అవసరమైన కనీస మౌలిక సౌకర్యాలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రంథాలయ పరిశీలనకు వచ్చిన జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ దృష్టికి కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి తీసుకెళ్లారు. ఆధునాతన పుస్తకాలు అద్భుతమైన పద ప్రయోగాలతో మనసుకు హత్తుకునేల ఉండే పుస్తకాలు కావాలి అని స్టడీకుర్చీలు, ప్యాడ్‌లు ద్విచక్ర వాహనాలకు ఆపుటకు పార్కింగ్ సౌకర్యం కావాలి, లైట్లు, ఫ్యాన్స్, కిటీకీలను గ్లాస్ ఫిట్టింగ్ చేసి సౌండ్ పొల్యూషన్ రాకుండా కిటికీలకు గ్లాస్ ఫిట్టింగ్ అలాగే త్రాగునీటి వసతి, మహిళలకు బాత్రూం సౌకర్యాలు లేవు, పాఠకులకు సౌకర్యాలుకల్పించి హాజరు శాతం పెంచేలా కృషి చేయాలని గ్రంథాలయమునకు వచ్చిన అదనపు కలెక్టర్‌ను కోరారు.



గ్రంథాలయా వసతులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

## భగత్ సింగ్ ఆశయ సాధన కోసం ఉద్యమాలకు సిద్ధం కావాలి

**అమరచింత,మార్చి 22,ప్రభాతవార్త :** షాహిద్ భగత్ సింగ్ ఆశయ సాధనకై యువత ఉద్యమాలకు సిద్ధం కావాలని డివైఎఫ్ఐ వనపర్తి జిల్లా అధ్యక్షులు,టి రాఘవేంద్ర యువతకు పిలుపునిచ్చారు.శుక్రవారం అమరచింత మండల కేంద్రంలో జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావే శంలో ఆయన మాట్లాడుతూ,ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎన్నికలలో ఏడా దికి కోటి ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన ఇప్పటివరకు కేంద్ర ప్రభు త్వం ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో విఫలమైందని ఆయన విమర్శించా రు. దేశంలో యువకులకు ఉపాధి అవకాశాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతు న్నారని తక్షణమే కేంద్ర ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాల ని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.భగత్ సింగ్ దేశం కోసం అతి చిన్న వయసులోనే విప్ల భావాలు కలిగి బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకం గా పోరాడిన మహోన్నత వ్యక్తి షహీద్ భగత్ సింగ్ అని ఆయన అన్నారు. ఈనెల 23న షాహీద్ భగత్ సింగ్ వర్ధంతి సభ అమరచింత పట్టణంలో ఏర్పాటు చేస్తున్నామని ఈ సభకు ముఖ్య అతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు,జాన్ వెస్లీ,డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి.ఆనగంటి వెంకటేష్ పట్టణంలోని యువకులు విద్యార్థులు భారీగా హాజరు కావా లని వారు కోరారు.ఈ కార్యక్రమంలో బి వెంకటేష్,అజయ్,శ్యాంసుందర్,కరుణాకర్,వెంకటేష్,ప్రశాంత్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎల్‌ఓసి అందజేత

**శ్రీరంగపురం మండలం,మార్చి 22,ప్రభాతవార్త :** మండల కేంద్రానికి చెందిన బోల్లేద్దుల కురుమూర్తి కూతురు భార్గవి హైద్రాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యం చేత బాధపడుతున్న విషయాన్ని మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరిరాజు ఎమ్మెల్యే మేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా మెరుగైన వైద్య చికిత్స కోసం సిఎం రిలీఫ్ ఫండ్ 2,00,000/ రెండు లక్షల ఎల్‌ఓసి మంజూరు చేయగా,ఇట్టి ఎల్‌ఓసి ని శుక్రవారం మండల కేంద్ర ములో బాధిత కుటుంబసభ్యులకు మండల నాయకులు శ్రీహరి రాజు అందచేశారు.ఈ సందర్భంగా శ్రీహరిరాజు మాట్లాడు తూ..నిరుపేద ప్రజలకు సిఎం సహాయ నిధి అండగా నిలుస్తుం దని,వైద్యం చేయించుకోలేని నిరుపేదలకు భారం కావద్దని ప్రభు త్వం నుంచి ఎల్‌ఓసి,వైద్యం చేయించుకున్న వారికి సీఎం సహా య నిధి ద్వారా సాయం చేయడం జరుగుతుందన్నారు.ఎల్‌ఓసి అందుకున్న బాధిత కుటుంబ సభ్యులు తమకు సహకరించిన ఎమ్మెల్యేకు,మండల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రజలతో ముఖా ముఖి..

**గద్వాల ప్రతినిధి మార్చి 22 ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ రితి రాజు గురువారం నాడు శాంతి నగర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించి ఫిర్యాదు దారులకు అందుబాటులో ఉంటానని ఎస్పీ రితిరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. వడ్డేపల్లి మండల ఫిర్యాదారులు నేరుగా సంప్రదించి తమ ఫిర్యాదులను అందజేయవచ్చు అన్నారు.తమ సమస్యలను తెలిపేందురు జిల్లా కేంద్రానికి రాలేని వారు పిర్యాదులు పరిష్కారం కాలేదని బావించిన ,ఇతర బాధితులు ఎవరైన మార్చి 28వ తేది (గురువారం) నాడు శాంతి నగర్ పోలీస్ స్టేషన్ లో నేరుగా తమను కలసి పిర్యాదులు అందజేయవచ్చు అని జిల్లా ఎస్పీ రితి రాజ్ , వడ్డేపల్లి మండల ప్రజలకు సూచించారు.పిర్యాదు దారులకు మరింత చేరువగా ఉండాలనే ఉద్దేశం తో మార్చి 28వ తేది (గురువారం) నాడు శాంతి నగర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించనున్న సందర్భంగా అక్కడి ప్రజలకు తమను కలుసుకునేందుకు అందుబాటులో ఉంటానని, ఎవరైన తమ సమస్యలను తెలిపేందుకు జిల్లా కేంద్రానికి రాలేని వారు తమ ఫిర్యాదులు పరిష్కారం కాలేదని బావించిన వారు,ఇతర బాధితులు ఎవరైన నేరుగా తమను కలుసుకొని ఫిర్యాదులు అందజేయచ్చు అని ఎస్పీ తెలిపారు.

## పౌష్టికాహారంపై అవగాహన

**ఆత్మకూర్ మార్చి 22 ప్రభాతవార్త :** జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీల లోని విద్యార్థిని విద్యార్థులకు పౌష్టికాహారం పట్ల అవగాహన కార్య క్రమాలు నిర్వహించాలని జిల్లా సంక్షే మఅధికారి లక్ష్మీబాయి వెల్లడించారు. శుక్రవారం రోజు ఆత్మకూరు పట్ట ణంలోని రెండు ఐదవ వార్డులలో కలిగిన అంగన్వాడీ సెంట ర్లను సం దర్శించి ఆమె రికార్డులను పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ బాలింతలకు పౌష్టికాహార వినియోగం పట్ల అంగన్వాడీ టీచర్లు ఆయాలు విస్తృతంగా అవగాహన కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అంగన్వాడీ సెంటర్లలో ఏ మాత్రం అవకతవకలు కొనసాగిన పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటానని ఆమె హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీటీచర్లు,ఆశావర్కర్లుతదతరులతోపాటుగాకాలనీవాసులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**మక్తల్,మార్చి 22 ప్రభాతవార్త :** ఎమ్మెల్యే తన నివాసంలో మహబూబ్‌నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి ఎన్నికల ప్రచార రథాన్ని ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ గెలుపుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని ప్రతిఒక్కరు సైనికుల్లాగా పనిచేసి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపిం చాలని కార్యకర్తలు ప్రతి గ్రామంలో పార్టీ కార్యకర్తలను బలోపేతం చేసి గడప గడపకు తిరిగి పార్లమెంట్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ పార్టీ నాయ కులు అత్యధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ రామలింగేశ్వరస్వామి కళ్యాణోత్సవం

## భక్తులతో కిటకిటలాడిన శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయం

**అడ్డాకుల,మార్చి 22 ప్రభాతవార్త :** దక్షిణ కాశీగా పిలవబడే కందూరు శ్రీరామలింగేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు గురువారం ప్రారంభం అయ్యాయి. పార్వతీ సమేత రామ లింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. కళ్యాణోత్సవానికి ఆలయ సిబ్బంది కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. స్వామివారి కళ్యాణోత్సవం కన్నుల పండువగా జరిగింది. స్వామివారికి పట్టు వస్త్రాదరణ దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి సతీమణి కవిత అందజేశారు. కాంగ్రెస్ నాయకులు నాగిరెడ్డి వారి సతీమణితో కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం దేవస్థానం ఆవరణలో బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి సతీమణి కవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈఓ రాజేశ్వరశర్మ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశాము ముఖ్యంగా భక్తులకు త్రాగునీరు ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాతరకు వచ్చిన భక్తులకు ఏర్పాట్లు అన్ని చేశామని వారు తెలిపారు.

కార్యక్రమంలో ఆలయ ఈఓ రాజేశ్వరశర్మ, ఆలయ కమిటి సభ్యులు, ఆల య సిబ్బంది ఎంపిటిసి శకుంతలమ్మ, జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షులు నాగిరెడ్డి, వారి సతీమణి కాంగ్రెస్ నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



స్వామివారి కళ్యాణం నిర్వహిస్తున్న పురోహితులు



స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పిస్తున్న దృశ్యం



స్వామివారి కళ్యాణానికి హాజరైన భక్తులు